**International Biodiversity conference 2012 Tenth Day on 10th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో పదవ రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు**

Mobilization of financial resources for protection of biodiversity continued to be a contentious issue for members of the Convention on Biological Diversity (CBD) who have gathered in Hyderabad for CoP-11.On Day III of their deliberations, working group 2 (formed to discuss the issue),decided on forming a contact group to further discuss the financial aspect to see whether a common ground could be reached. This contact group, as was decided on Wednesday, will be cochaired by Belgium and South Africa.

Working group 1, however, concluded its day on a more positive note with parties managing to come to a consensus on the issue of indigenous communities and conservation of local knowledge.
A proposal presented to the group about declaring July 13 as the international local communities' day was, however, struck down.

Most delegates felt that such a decision was the prerogative of the UN General Assembly, said David Ainsworth, information officer and spokesperson, CBD.

మానవ మనుగడకు ఎంతో ఉపకరించే రాబందులు ఇబ్బందుల్లో పడ్డాయి. జంతు కళేబరాలపై ఆధారపడి బతికే ఆ సంతతి క్రమేణా కనుమరుగవుతోంది. దీంతో మానవుల ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిడ్నీ సమస్యల కారణంగా రాబందులు మృత్యువాత పడుతుండడంతో బాక్టీరియా వ్యాప్తితో వ్యాధులు త్వరితగతిన విస్తరిస్తాయని నిపుణులు అంటున్నారు. ఇదే అంశంపై హైదరాబాద్‌లో జరుగుతున్న జీవవైవిధ్య సదస్సులో ప్రతినిధులు చర్చించారు.

257294 పర్యావరణ మిత్రులు, ప్రకృతి సంరక్షులైన రాబందులు... ప్రమాదపుటంచుల్లో పడ్డాయి. వెటర్నరీ డ్రగ్ వీటి పాలిట శాపంగా పరిణమిస్తోంది. దక్షిణాసియాలో గత 20 ఏళ్లలోనే దాదాపు 99 శాతం రాబందులు అంతరించిపోయాయి. జంతు కళేబరాలను

ఆహారంగా తీసుకునే రాబందులను రక్షించుకోకపోతే భవిష్యత్తులో పర్యావరణం కలుషితమై వ్యాధులు ప్రబలే అవకాశమూ లేక పోలేదని 'బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ (బీఎన్‌హెచ్ఎస్)' ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే 'ఇంట ర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయూసీఎన్)' రాబందులను అంతరించిపోతున్న పక్షి జాతుల జాబితా(రెడ్ లిస్ట్)లో చేర్చింది. ప్రధానంగా మూడు పేట రకాలైన రాబందులు ఎక్కువగా అంతరించి పోతున్నాయి.

వెనుకభాగం తెల్లగా ఉండేవి, పొడవాటి ముక్కు గలవి, సన్నసైన ముక్కు గల జాతులు అంతరించిపోయే దశకు చేరుకున్నాయని బీఎన్‌హెచ్ఎస్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి రాబందులను రోడ్లు, రైల్వే లైన్ల పక్కన, చెత్త డంపింగ్ కేంద్రాల్లో చూస్తుంటాం. ఇలాంటి ప్రాంతాల్లో పడేసే జంతు కళేబ రాలను ఆహారంగా తీసుకుంటాయి. ఎప్పటికప్పుడు కళేబరాలను తినేస్తూ ఉండడం వల్ల పరిసరాల్లో, పర్యా వరణంలోకి వ్యాధికారక బ్యాక్టీరియాలు విస్తరించే అవకాశం ఉండదు. ఇలాంటి కళేబరాలను తిని కుక్కలు పిచ్చికుక్కలుగా మారుతుం టాయి. ఇవి కాటు వేస్తుండడంతో మనుషుల్లో రేబిస్ వ్యాధి విస్తరిస్తుంది. ఇటీవల కాకినాడ ప్రాంతంలో రేబిస్ విస్తరించి పలువురు మత్యువాత పడిన అంశం ఆందోళన కలిగించేదే. పైగా కళేబరాలతో భూగర్భ జలాలూ కలుషితమవుతున్నాయి.

పార్శీలు తమ మృతదేహాలను రాబందులకు ఆహారంగా వేయడం వారి సంప్రదాయం. హైదరాబాద్‌లోని పార్శీగుట్ట ప్రాంతం లో ఎక్కువగా ఉండే పార్శీలు... ప్రస్తుతం రాబందులు కనుచూపు మేరలో కని పించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంటే రాబందులు కళేబరాలు, మతదేహాలను తినేస్తూ పరిసరాలను శుభ్రంగా మార్చి ఒకరకంగా మానవులు, జంతుజాలం పాలిట సంరక్షులు(కస్టోడియన్)గా పని చేస్తున్నాయి. కానీ ఇవి అపాయకర స్థితిలో పడిపోవడంతో మానవ ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉందని బీఎన్‌హెచ్ఎస్ డైరెక్టర్ దత్తాత్రేయ మణి ఆందోళన వ్యక్తం చేశారు.

డ్రగ్ వల్లే పొంచి ఉన్న ప్రమాదం : రాబందుల్లో ప్రధానమైన మూడు వేట జాతులు అంతరించిపోవడానికి 'డిక్లోఫినాక్' అనే వెటర్నరీ డ్రగ్ కారణమని పరి శోధకులు తేల్చారు. నొప్పుల నివారణ కోసం పశువులకు ఈ మందును ఇంజ క్షన్ రూపంలో ఇస్తుంటారు. ఇది ప్రమాదకర డ్రగ్ అని నిరూపణ కావడంతో దీనిని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అయినా మన దేశంలో పశువులకు డ్రగ్‌ను ఇస్తూనే ఉన్నారు. చనిపోయిన పశువుల్లో ఈ డ్రగ్ అవశేషాలు ఉండిపోవడంతో వాటిని ఆహారంగా తీసుకుంటున్న వేట జాతుల రాబందులకు ప్రాణాంతకంగా మారుతోంది. డ్రగ్ కారణంగా రాబందుల్లో మూత్రపిండాల సమస్యలు తలెత్తి మృత్యువాత పడుతున్నాయని పర్యావరణ మిత్రులు, పక్షి జాతుల సంరక్షులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఒక్క సమస్యతోనే ప్రస్తుతం దక్షిణాసియా దేశాలు, ఇతర దేశాల్లో గత 20 ఏళ్ల నుంచి 99 శాతం వరకు మూడు రకాల వేట జాతులైన రాబందులు అంతరించి పోయాయని చెబుతున్నారు. అందుకే రాబం దుల పరిరక్షణ కోసం యూకేలోని రాయల్ సొసైటీ ఫర్ ద ప్రొటెక్షన్ ఆఫ్ బర్డ్సతో కలిసి బీఎన్‌హెచ్‌ఎస్ కషి చేస్తోంది. దేశంలోని హర్యానా, పశ్చిమబెంగాల్‌లోని రాజభట్ ఖావా, అస్సాంలోని రాణి ప్రాంతాల్లో రాబం దుల పరిరక్షణ, బ్రీడింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి సంరక్షణా చర్యలు చేపట్టింది. అంతరించిపోతున్న మూడు జాతులకు చెందిన 271 రాబందులు ప్రస్తుతం తమ కేంద్రాల్లో ఉన్నాయని బీఎన్‌హెచ్‌ఎస్ కమ్యూనికేషన్స్ మేనేజర్ అతుల్ సాథే తెలిపారు.

**సదస్సులో చర్చించిన అంశాలు**

ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు ఆర్టిక్ 8, సంబంధిత నియమాలు, సహకార, జీవవైవిధ్యం మీద ఔట్‌రీచ్, యునై టెడ్ నేషన్స్ డికేడ్, జీవవైవిధ్యంపై డికేడ్‌తోపాటు అంతర్జాతీయ సంస్థలు, ఇతర సౌకర్యాలు, అభివృద్ధిలో సహకారం, వ్యవసాయ జీవ వైవిధ్యం, ఫారెస్ట్ జీవ వైవిధ్యం వంటి అంశాలను చర్చించారు.

మధ్యాహ్నం 3 గంటల నుంచి 6గంటల వరకు సభ్యదేశాల పదవ సమాయం నిర్ణయాల నుంచి తలెత్తే ఇతర సమస్యలు, యదార్థమైన పొడి, ఉప ఆర్ద్ర భూములు, జీవ వైవిధ్యం, అంతస్థలీయ జలాలలో జీవవైవిధ్యం, రక్షిత ప్రాంతాలు వంటి అంశాలపై ప్రతినిధులు చర్చలు జరిపారు.

**బయో డైవర్సిటీ సైడ్గ ఈవెంట్స్...**

మధ్యాహ్నం 1.15 నుంచి 2.45 గంటల వరకు బ్రీడ్ సేవర్ లైఫ్ నెట్‌వర్క్ అవార్డు ప్రయత్నం-పాల్గొనే లోకల్ పశుసంపద యొక్క డాక్యుమెంటేషన్, గుర్తింపు-సమాజంలో స్థోమతకు జాతులను పరిరక్షించడంపై పి. వివేకానందన్ ప్రసంగించారు.

ఎఫ్ఎఓ, సిఐఆర్ఎడి, సిజిఐఎఆర్, డబ్ల్యుహెచ్ఓ, జీవవైవిధ్య సెక్రటరియేట్ డెవలప్‌మెంట్ ఫుడ్ సెక్యూరిటీ, మానవ ఆరోగ్యం జీవవైవిధ్యం మీద ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది. అలాగే జీవ వైవిధ్యం, ఆహార భద్రతపై చర్చలు జరిపారు.

ఐచీ టార్గెట్ 11 ఇంటరప్టింగ్, ట్రాకింగ్ వాట్ రక్షిత ప్రాంతాలు సిస్టమ్స్ ప్రపంచవ్యాప్తంగా, ఆసియాల్లో విజయాన్ని లుక్‌లైన్ చేస్తుంది ? అన్న అంశంపై పర్యావరణ మంత్రిత్వ శాఖ ఫిన్నిష్, జపనీస్ మంత్రిత్వశాఖ, పర్యావరణం, లైఫ్ వెబ్ చొరవ, ఐయుసిఎన్ ఏషియా ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.

జీవ వైవిధ్య సమ్మతితో గ్లోబల్ బలమైన విదేశీయుడు స్పీసీస్ ఇన్ఫర్మేషన్ పార్టనర్‌షిప్ ఆవిష్కరణ తోపాటు యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ్రప్రోగ్రామ్ వరల్డ్ కన్జర్వేషన్ మానిటరింగ్ సెంటర్, సిబిడి జీవవైవిధ్యం లక్ష్యాలకు ఆర్ఈడీడీ లింక్, అమలు, ప్రపంచ పర్యాటక రంగ సంస్థ జీవ వైవిధ్య పరిరక్షణ, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ పర్యాటక వాటా వంటి అంశాలను చర్చించారు.

జపాన్ పర్యావరణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సామజిక పర్యావరణ ప్రొడక్షన్ దృశ్యాలు-

వైవిధ్యం-పర్యావరణ విధానాల సేవల ప్రచారం, ఇంటర్నేషనల్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ చట్టం కేంద్ర ఐచీ జీవవైవిధ్య లక్ష్యాలను సాధించే చట్టపరమైన సంసిద్ధతపై చర్చ జరిగింది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్టి) ఆధ్వర్యంలో ఈక్విటీ, అధికారం, అభివృద్ధి, సైన్స్ స్కేలబుల్ సాంకేతిక సొల్యూషన్స్ ద్వారా రక్షిణ ప్రాంతాల చుట్టూ సంరక్షణ, జీవనాధారానికి ఇంటిగ్రేటింగ్ అంశాలపై చర్చతోపాటు జీవ వైవిధ్యం బోర్డు, బయోవైల్డ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నీటి వినియోగం, డ్రైల్యాండ్ జీవవైవిధ్యం, జీవనోపాధికి తగ్గ ప్రాముఖ్యంపై చర్చించారు.

ముంబాయి నే చురల్ హిస్టరీ సొసైటీ (బీఎన్‌హెచ్ఎస్), సేవ్ (అంతరించిపోకుండా ఆసియా రాబందులు) సహకారంతో ఐయుసిఎన్ ఏషియా ప్రాంతీయ కార్యాలయం సౌత్ ఏషియా రికవరీ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది.

కమ్యూనిటీ ఎకనామిక్స్ అండ్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్స్ సొసైటీ కేంద్రం రైతుల జీవనోపాధికి భద్రత ఇచ్చే చట్టబద్ధమైన వ్యవస్థ ప్రభావంతోపాటు జీవ వైవిధ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై యుఎన్ కళాశాల విద్యార్థులతో నేషనల్ గ్రీన్‌కార్ప్స ప్రత్యేక సమావేశంలో చర్చించారు.